కాలుష్య కారక పరిశ్రమల్లో క్రమం తప్పకుండా తనిఖీలు

- పర్యావరణ నాణ్యతపై శాస్త్రీయ ఆధారిత పర్యవేక్షణ మరింత బలోపేతం
- అధికారులను ఆదేశించిన కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: ప్రాంతీయ, జోనల్ స్థాయి కార్యాలయాలు కాలుష్య నియంత్రణ మండలి క్షేత్రస్థాయి కార్యకలాపాలకు కీలకమైన కేంద్రాలుగా పనిచేస్తున్నందున, ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, పర్యావరణ ప్రమాణాలు, కాలుష్య నియంత్రణ నిబంధనలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి అందే కాలుష్య సంబంధిత ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, పర్యావరణ నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కూడా ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ నాణ్యతపై శాస్త్రీయ ఆధారిత పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, మెంబర్ సెక్రటరీ రవి ఆధ్వర్యంలో హైదరాబాద్ సనత్‌నగర్‌లోని కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో రాష్ట్రంలోని రెండు జోనల్ ఆఫీసులు, పది రీజనల్ ఆఫీసుల అధికారులు, డివిజనల్ అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. టిజిపిసిబి చైర్మన్‌గా రాజశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత కాలుష్య నియంత్ర మండలి అధికారులతో నిర్వహించిన తొలి సమీక్ష కావడంతో సంస్థ పరిధిలో చేపడుతున్న కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, పిసిబి కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

రబీ పంటల మద్దతు ధరల పెంపు చరిత్రాత్మకం

- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సయ్య

మన తెలంగాణ/హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం 2027.28 రబీ పంటలకు మద్దతు ధరలను పెంచుతూ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మీ నర్సయ్య అన్నారు
. రైతన్నల సంక్షేమానికి, వారి ఆర్థిక పరిపుష్టికి అత్యున్నత ప్రాధాన్యతని స్తూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం 2027.28 రబీ మార్కెటింగ్ సీజన్‌కు గాను కనీస మద్దతు ధరలను భారీగా పెంచు తూ గొప్ప నిర్ణయం తీసుకుందని హర్షం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ దేశ ప్రగతికి రైతన్నలే వెన్నెముక అనే నమ్మకంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అన్న దాతలు పెట్టే ప్రతి రూ.100 పెట్టుబడికి రూ. 150 రాబడి వచ్చేలా, అంటే ఉత్పత్తి వ్యయంపై కనీసం 1.5 రెట్లు (50 శాతం నికర లాభం) లభించేలా కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. నూనెగింజలు, పప్పుధాన్యాలకు కేంద్రం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.

మచ్చర్ ధైర్యసాహసాలపై రాహుల్ గాంధీ మౌనం ఎందుకు?

- బిజెపి చీప్ రాంచందర్ రావు

మన తెలంగాణ/హైదరాబాద్: గాల్లో ప్రయాణిస్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో సహపైలట్ దాడి చేసి విమానాన్ని కూల్చేందుకు యత్నించగా, తీవ్రంగా గాయపడి కూడా ఎదురొడ్డి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ కనబరిచిన అద్భుతమైన ధైర్యసాహసాలపై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతుంటే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కనీసం స్పందించకపోవడాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా తప్పు బట్టారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేది కగా రోజంతా పలు అంశాలపై వరుస పోస్టులు పెట్టిన రాహుల్ గాంధీ, పైలట్ ధైర్యసాహసాల విషయంలో ఎందుకు మౌనం వహించారో సమాధానం చె ప్పాలని నిలదీశారు.

సిఎం చంద్రబాబు కేంద్రంలో చక్రం తిప్పితే బిసి రిజర్వేషన్ల పెంపు సాధ్యం: జాజుల

మన తెలంగాణ / హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేయడాన్ని తాము ముందే ఊహించామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో తెలంగాణ, బీహార్ రాష్ట్రాలు కూడా కులగణన చేసి బిసి రిజర్వేషన్లు పెంచితే అక్కడి హైకోర్టులు కొట్టివేశాయని, ఇప్పుడు ఎపిలో కూడా అదే పునరావృతమైందని అన్నారు. దేశవ్యాప్తంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించకూడదనే సుప్రీంకోర్టు తీర్పు ఉందని, అందుకే ఏ రాష్ట్రం పెంచినా అది చెల్లుబాటు కాదనే విషయం ప్రభుత్వాలకు తెలుసని పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్ల పెంపు హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లినా ఫలితం ఉండదని, ఇది రాజకీయ నిర్ణయంతోనే సాధ్యమవుతుందని జాజుల అన్నారు.'సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీహార్ సిఎం నితీష్ కుమార్ అనుకుంటే 24 గంటల్లో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బిసి రిజర్వేషన్లు సాధించవచ్చని అన్నారు. కేంద్రంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు బిసిలపై చిత్త శుద్ధి ఉంటే వెంటనే ప్రధాని మోడీతో భేటీ జరిపి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు ఆహ్వానం

మనతెలంగాణ/హైదరాబాద్ : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మారగాని శ్రీనివాస్ రావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈ నెల 4వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మహేష్ కుమార్ గౌడ్‌కు ఆయన అందజేశారు.

ఎఫ్‌పిఓలకు అంతర్జాతీయ మార్కెట్‌పై అవగాహన

మన తెలంగాణ/హైదరాబాద్ : రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పిఓలు) తమ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా 'ఎగుమతి అనుసంధాన కార్యక్రమం' ఉపయోగపడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ అన్నారు. గురువారం తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఎఫ్‌పిఓల అనుసంధాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎఫ్‌పిఓలకు మార్కెట్ అవకాశాలు, ఎగుమతులపై అవగాహన కల్పించడంతో పాటు, ఆర్థిక సహాయ వ్యవస్థలను బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. క్రెడిట్ సపోర్ట్, ఆర్థిక సాయం అందించడంలో టిజిసిఏబి పాత్రను వివరించారు.

SRI VENKATESHWARA COLLEGE OF PHARMACY
Approved by PCI & Affiliated to Osmania University 86.
Hi-tech City Road, Madhapur, Hyd-81 College Code -VCOP
Ph: 9966991548, 9666277873
ADMISSION NOTIFICATION FOR SPOT ADMISSIONS-2026-27

Pharm.D(PB)	1 Seat
M. Pharmacy (Pharmaceutics)	1 Seat
M. Pharmacy (Ph.Analysis)	2 Seats

Applications can be had from the college/downloaded from our website. Seats will be allotted based on merit at the prescribed fees As per the PGECET guidelines
Last Date: 09-10-2026. www.svcollegofpharmacy.com Sd/- Secretary

भाकृ अनुप-भारतीय तिलहन अनुसंधान संस्थान
ICAR-Indian Institute of Oilseeds Research
Rajendranagar, Hyderabad-500 030, Telangana State, India
Tel.: 040-24598204, Website: http://www.icar-iior.org.in
ISO 9001 : 2015 Certified Institute
F.No. A-12024/1/2026-ADMIN-IIOR Date: 26.09.2026
WALK-IN-INTERVIEW FOR FIELD ASSISTANTS ON 08.10.2026
The ICAR-Indian Institute of Oilseeds Research, a reputed research institute located at Hyderabad, India invites applications from eligible candidates for recruitment to contractual position of Field Assistants (Four Posts) under National Mission on High Yielding Seeds – Sunflower Project.
For detailed information regarding eligibility, Emoluments & terms and conditions, please visit IIOR website : www.icar-iior.org.in.
PI of the NMHYS-Sunflower Project

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
కార్యనిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయం,
శేరిలింగంపల్లి సర్కిల్-49, ఎస్ఎల్‌పి జోన్, సిఎంసి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
NIT No.47/EE/CIR-49/SLPZ/CMC/1-2/2026-27. తేదీ : 01.10.2026
పని కేటగిరి : ఇతర పనులు, అంచనా మొత్తం (రూ.లక్షలలో) : రూ.1086242.00, బిడ్ల స్వీకరణ కొరకు ప్రారంభ తేదీ/ ఆఖరి తేదీ & సమయం : 03.10.2026న మ.03.00 గం.ల/ 07.10.2026న మ.03.00 గం.ల వరకు. అధికారి పేరు & చిరునామా, సెల్ నెం.: EE, CIR-49, SLPZ, CMC, Cell No.9000115410.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, సర్కిల్-49, CMC
DIPR RO No.11003-PP/CL/Adv/2026-27, తేదీ : 01.10.2026

మోతీలాల్ ఓస్వాల్ ఫినవెస్ట్ లిమిటెడ్
(CIN: U65100MH2006PLC165469)
motilal oswal Finvest
సమీకృత కార్యాలయం: మోతీలాల్ ఓస్వాల్ టవర్, రహింతుల్లా సయానీ రోడ్, పరేల్ ఎసీటి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబై - 400 025.
ఫోన్: + 91-22-41656048. వెబ్‌సైట్: www.motilaloswalfinvest.com
బహిరంగ ప్రకటన - హైదరాబాద్ లోని బ్రాంచ్ కార్యాలయం మూసివేత
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నమోదైన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ అయిన మోతీలాల్ ఓస్వాల్ ఫినవెస్ట్ లిమిటెడ్, నమోదిత కార్యాలయం మోతీలాల్ ఓస్వాల్ టవర్, రహింతుల్లా సయానీ రోడ్, పరేల్ ఎసీటి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబై మహారాష్ట్ర, ఇండియా, 400025 వారు ప్రజలందరికీ ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, ఈ నోటీసు తేదీ నుండి 3 నెలల నుండి వర్తింపుతో అనగా 01 జనవరి, 2027న వ్యాపార వేళలు ముగిసినవృటి నుండి మిడ్‌టౌన్, 3వ & 4వ అంతస్తు, రోడ్ నెం.1, వెంగళ్ రావు పార్క్ ఎదురుగా, ద్వారకాపురి, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 లో ఉన్న బ్రాంచ్ కార్యాలయాన్ని శాశ్వతంగా మూసివేస్తున్నారు.
సదరు బ్రాంచ్ కార్యకలాపాలు పైన తెలిపిన వర్తింపు తేదీనుండి నిలిపివేయబడతాయి మరియు కంపెనీ తన రిజిస్టర్డ్ కార్యాలయం నుండి కార్యకలాపాలను కొనసాగిస్తూ వినియోగదారులకు సేవలను అందిస్తుంది.
ఏదైనా సహాయం కోసం, వినియోగదారులు 022-41656048 నంబర్‌కు కాల్ చేయవచ్చు లేదా ఇమెయిల్ ద్వారా వ్రాయవచ్చు. ఇమెయిల్ ఐడి: nbfcquery@mofinvest.com సంబంధిత ఖాతాదారులందరూ ఈ నోటీసు ద్వారా ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరడమైనది.
మోతీలాల్ ఓస్వాల్ ఫినవెస్ట్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు తరపున మరియు కొరకు
సం/-
ప్రదేశం : ముంబై పార్థ్ జోషి మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ
తేదీ: 01 అక్టోబర్, 2026 DIN: 02951058

కెనరా బ్యాంక్
ఎఆర్ఎం బ్రాంచ్
3వ అంతస్తు, సర్కిల్ ఆఫీస్ భవనం, ఎంసిహెచ్ నం.10-3-163 & 10-3-163/ఎ, ప్లాట్ నం.85, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్- 500026.
Ref: 2752/2026-27/SL/VIVEK WIRE/05 తేదీ: 29.09.2026
అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6) 9(1)లోని నిబంధనలను చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునదిమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటారు కుదువ/తనఖా పెట్టగా సోమాజిగూడ-2 బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనము చేసుకొనబడి వేలంపాట కొరకు కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్ కు బదిలి చేయబడి, కెనరా బ్యాంక్, సోమాజిగూడ-2 బ్రాంచ్ వారికి బకాయి ఉన్న మొత్తం తేదీ 31.01.2026 నాటికి రూ. 78,44,345.19/- (రూపాయలు డెబ్భై ఎనిమిది లక్షల నలభై నాలుగు వేల మూడు వందల పంతొమ్మిది మాత్రమే), వడ్డీ మరియు దానిపై బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులు మొనగు వాటిని రుణగ్రహీత మెస్సర్స్ వివేక్ వైర్ ఇండస్ట్రీస్, మరియు భాగస్వామిలు/సోదరులు ఎ) శ్రీ బాన వివేక్, తండ్రి బాన చంద్ర మౌలి, బి) శ్రీ బాన సాయి తేజ, తండ్రి బి వెంకటయ్య, సి) శ్రీమతి బాన దుర్గిణి, భర్త చంద్ర మౌలి, నుండి రాబట్టు కొనుటకు "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏదైతే ఎలా ఉందో అది అలాగే" ప్రాతిపదికన తేదీ: 22.10.2026న అమ్మబడును.
ఈ-వేలం తేది & సమయం : 22.10.2026న ఉ॥ 11.30 గం॥ల నుండి మ॥ 12.30 గం॥ల వరకు
(అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషములకు ఒకపాలి అపరిమిత పొడిగింపుతో)
బయానా దాఖలుచేయుటకు ఆఖరి తేది 21.10.2026 న సాం. 5.00 గం.ల వరకు
రుణగ్రహీతల పేర్లు & చిరునామా : మెస్సర్స్ వివేక్ వైర్ ఇండస్ట్రీస్, ప్లాట్ నెం.334 & 315 ఫైవ్ క్రైస్ రోడ్, సుఖాస్ నగర్, జీడిమెట్ల, మేడ్చల్, తెలంగాణ-500055. ఎ) శ్రీ బాన వివేక్, తండ్రి బాన చంద్ర మౌలి, ప్లాట్ నెం.505, 1వ అంతస్తు, సుఖాస్ నగర్ కాలనీ, కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-500055. బి) శ్రీ బాన సాయి తేజ, తండ్రి బి వెంకటయ్య, ఇంటి నం. 7-63-3-1-1, విజయపురి నగర్, జవిఎ జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-500055. సి) శ్రీమతి బాన దుర్గిణి, భర్త చంద్ర మౌలి, ఇంటి నం. 9-291, అయోధ్య నగర్, జీడిమెట్ల గ్రామం, కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-500055.
మొత్తం బకాయి తేది 31.01.2026 నాటికి రూ. 78,44,345.19 (రూపాయలు డెబ్భై ఎనిమిది లక్షల నలభై నాలుగు వేల మూడు వందల నలభై ఐదు మరియు పైనపై వంతొమ్మిది మాత్రమే) దానిపై వడ్డీ మరియు ఛార్జీలతో.
స్థిరాస్తి వివరాలు మరియు ఫుల్ట్ అవరిబంధాలు : తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జీడిమెట్ల మండలం, జీడిమెట్ల గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల గ్రామం, ఫ్లాట్ నెం.7 క్రింద కవర్ చేసిన సుఖాస్‌నగర్, సర్వే నం. 241 లో 40 చ.గ.ల అవిభాజ్య వాటాగా భూమిలో 1154 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "కుందన్ మిశ్రి"లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్యాక్ నెం.2 యూనిట్ది. సరిహద్దులు: ఉత్తరం: 4-0 వెడల్పు కాంపౌండ్ వాల్ మరియు నెం.5-3-844తో గల పొరుగువారి గృహము, దక్షిణం: 7' వెడల్పు కారిడార్, తూర్పు: 5' వెడల్పు కాంపౌండ్ వాల్ మరియు పొరుగువారు, పడమర: లిఫ్ట్ మరియు 7' వెడల్పు కారిడార్.
ఆస్తి నెం. 2 : హైదరాబాద్, మేడ్చల్ రోడ్, గోపామహల్ రోడ్ వద్ద మున్సిపల్ నెం. 5-3-840 & 5-3-840/1 అవరణములో మొత్తము 822.88 చ.గ.లకు గాను 30 చ.గ.ల అవిభాజ్యవాటాగాగల భూమితో 1267 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "కుందన్ మిశ్రి"లోని 1వ అంతస్తులోని ప్యాక్ నెం. 3 యూనిట్ది. సరిహద్దులు: ఉత్తరం: 7' వెడల్పు కారిడార్, దక్షిణం: 3' వెడల్పు కాంపౌండ్ వాల్ మరియు పొరుగువారు, తూర్పు: 5' వెడల్పు కాంపౌండ్ వాల్ మరియు పొరుగువారు, పడమర: స్టెయిర్‌కేస్ మరియు 7' వెడల్పు కారిడార్.
ఆస్తి నెం. 3 : హైదరాబాద్, మేడ్చల్ రోడ్, గోపామహల్ వద్ద మున్సిపల్ నెం. 5-3-840 & 5-3-840/1 అవరణములో (మొత్తము 822.88 చ.గ.లకు గాను) 30 చ.గ.ల అవిభాజ్యవాటాగాగల భూమితో 1254 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "కుందన్ మిశ్రి"లోని 1వ అంతస్తులోని ప్యాక్ నెం. 101 యూనిట్ది. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: 6' వెడల్పు కారిడార్, తూర్పు: లిఫ్ట్ మరియు 6'-9" వెడల్పు కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశము.
ఆస్తి నెం. 4 : హైదరాబాద్, మేడ్చల్ రోడ్, గోపామహల్ వద్ద మున్సిపల్ నెం. 5-3-840 & 5-3-840/1 అవరణములో (మొత్తము 822.88 చ.గ.లకు గాను) 28 చ.గ.ల అవిభాజ్యవాటాగాగల భూమితో 1208 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "కుందన్ మిశ్రి"లోని 1వ అంతస్తులోని ప్యాక్ నెం. 102 యూనిట్ది. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: 6' వెడల్పు కారిడార్, తూర్పు: ఖాళీ ప్రదేశము, పడమర: లిఫ్ట్ మరియు 6'-9" వెడల్పు కారిడార్.
ఆస్తి నెం. 5 : హైదరాబాద్, మేడ్చల్ రోడ్, గోపామహల్ వద్ద మున్సిపల్ నెం. 5-3-840 & 5-3-840/1 అవరణములో (మొత్తము 822.88 చ.గ.లకు గాను) 30 చ.గ.ల అవిభాజ్యవాటాగాగల భూమితో 1257 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "కుందన్ మిశ్రి"లోని 1వ అంతస్తులోని ప్యాక్ నెం. 103 యూనిట్ది. సరిహద్దులు: ఉత్తరం: 6' వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశము, తూర్పు: ఖాళీ ప్రదేశము, పడమర: స్టెయిర్‌కేస్ మరియు 7' వెడల్పు కారిడార్.
ఆస్తి నెం. 6 : హైదరాబాద్, మేడ్చల్ రోడ్, గోపామహల్ వద్ద మున్సిపల్ నెం. 5-3-840 & 5-3-840/1 అవరణములో (మొత్తము 822.88 చ.గ.లకు గాను) 30 చ.గ.ల అవిభాజ్యవాటాగాగల భూమితో 1312 చ.అ.ల ప్లింత్ ఏరియాతో "కుందన్ మిశ్రి"లోని 1వ అంతస్తులోని ప్యాక్ నెం. 104 యూనిట్ది. సరిహద్దులు: ఉత్తరం: 6'-0" వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశము, తూర్పు: స్టెయిర్‌కేస్ మరియు 7' వెడల్పు కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశము.
స్థాపిత రకం : లాంఛనప్రాయము
రిజర్వ్ ధర : ₹ 6,84,20,599/- ధరావత్తు : ₹ 68,42,060/-
క్ర.సం. 2 : రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు): (1) శ్రీ ఉపేతి వెంకుశేషసాల్ సాహితీ, 2) సంకీర్ణ బాబు, 3) దివిజన్ పబ్లిక్ ప్రియ మరియు 4) అంగంటి నరేందర్ గౌడ్; రావల్సిన బకాయి మొత్తం: 30.09.2026 నాటికి రూ. 6,30,29,082.40 (రూపాయలు ఆరు కోట్ల ముప్పై లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనభై రెండు మరియు పైనపై సంఖ్య మాత్రమే) మరియు దానిపై ఇప్పటి వరకు అయిన వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు అదనము.
స్థిరాస్తి వివరాలు : తడ్డినారం గ్రామ పంచాయితీ క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, తడ్డి అన్నారం గ్రామం వద్దవున్న సర్వే నెం. 94/ఎ, ఎఎ లలోని 4000 చ.గ.లు లేదా 3344.4 చ.మీ.ల విస్తీర్ణంగల ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 50' రోడ్డు మరియు సర్వే నెం.లు 93 మరియు 90, దక్షిణం: విక్రయదారు భూమి, తూర్పు: సర్వే నెం.లు 85 & 86 లలోని భూమి, పడమర: సర్వే నెం. 93 మరియు పొరుగువారి భూమి.
స్థాపిత రకం : లాంఛనప్రాయము
రిజర్వ్ ధర : ₹ 2,40,97,500/- ధరావత్తు : ₹ 24,09,750/-
క్ర.సం. 3 : రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు): 1. దీపిక్ దీక్షిత్స్, 2. ఆయుశ్రీ అనిల్ మరియు 3. అనిల్ వస్తుంతరాపు, రావల్సిన బకాయి మొత్తం: 30.09.2026 నాటికి రూ. 6,33,51,836.98 (రూపాయలు ఆరు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక్క వేల ఎనిమిది వందల ముప్పై ఆరు మరియు పైనపై తొమ్మిది ఎనిమిది మాత్రమే) మరియు దానిపై ఇప్పటి వరకు అయిన వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలతో పాటు.
స్థిరాస్తి వివరాలు : రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, రాంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీలోని సర్వే నెం. 386 భాగములో (మొత్తము 5000 చ.గ.లకు గాను) 2500 చ.గ.ల లేదా 2090 చ.మీ.ల విస్తీర్ణము గల ఓపెన్ ల్యాండ్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 100' వెడల్పు రోడ్డు (రాంపల్లి క్రాస్ రోడ్ నుండి రాంపల్లి), దక్షిణం: సర్వే నెం. 386 భాగములోని పొరుగువారి భూమి, తూర్పు: విక్రయదారుల భూమి, పడమర: పొరుగువారి భూమి.
స్థాపిత రకం : భాతికము
రిజర్వ్ ధర : ₹ 2,30,18,039/- ధరావత్తు : ₹ 23,01,804/-
క్ర.సం. 4 : రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు): (1) జ. సుబ్బా రెడ్డి, 2) గుదిబండి సుబ్బా రెడ్డి మరియు 3) ధనలక్ష్మి గుదిబండి; రావల్సిన బకాయి మొత్తం: 30.09.2026 నాటికి రూ. 1,87,81,139.12 (రూపాయలు ఒక కోటి ఎనభై ఏడు లక్షల ఎనభై ఒక్క వేల నూట ముప్పై తొమ్మిది మరియు పైనపై మప్పైండు మాత్రమే) మరియు దానిపై ఇప్పటి వరకు అయిన వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలతో పాటు.
స్థిరాస్తి వివరాలు : తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కీసర రెవెన్యూ మండలం, రాంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీలోని సర్వే నెం. 386 భాగములో (మొత్తము 5000 చ.గ.లకు గాను) 1500 చ.గ.లు లేదా 1254 చ.మీ.ల విస్తీర్ణము గల ఓపెన్ ల్యాండ్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 100' వెడల్పు రోడ్డు (రాంపల్లి క్రాస్ రోడ్ నుండి రాంపల్లి), దక్షిణం: సర్వే నెం. 386 భాగములోని పొరుగువారి భూమి, తూర్పు: విక్రయదారుల భూమి, పడమర: సర్వే నెం. 402 భాగములోని పొరుగువారి భూమి.
స్థాపిత రకం : లాంఛనప్రాయము
రిజర్వ్ ధర : ₹ 3,40,20,000/- ధరావత్తు : ₹ 34,02,000/-
ఇ-వేలము తేది & సమయం : 30.10.2026, క్రసం. 1 కొరకు : ఉ. 10.30 గం.ల నుండి ఉ. 11.30 గం.ల వరకు, క్రసం. 2 : ఉ. 11.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు, క్రసం. 3 : మ. 02.30 గం.ల నుండి మ. 03.30 గం.ల వరకు, క్రసం. 4 : మ. 03.30 గం.ల నుండి సా. 04.30 గం.ల వరకు.
ఇ-వేలం పోర్టల్: https://www.bankeauctions.com/
తాకట్టు రుణభారములు
విక్రయించబడుతున్న స్థిరాస్తి అస్తిపై ఏదేని తాకట్టు రుణభారముల గురించి RFL కు తెలియదు. అస్తిని గల పార్టీలు వారి సంతృప్తి కొరకు స్థిరాస్తి అస్తిపై వారి సంతృప్తి అధ్యయనము చేసుకోవలెను. పైన తెలిపిన స్థిరాస్తి అస్తి యొక్క ఫిటోనెస్/ టైటిలకు సంబంధించి ఏదేని ధ్రువీకరణ చేయుటకు లేదా ఏదేని రూపంలో గ్యారంటీ స్థిరాస్తి క్రెడిటార్ (RFL) ఇవ్వరు.
అమ్మకం యొక్క ఇతర వివరాలు :
1. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు స్థిరాస్తి క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://uatreligarefinvests.webflow.io/auction-notices లో ఎగ్సాటు చేయబడిన లింక్‌ను రిఫర్ చేయగలరు.
2. ఇ-వేలం గురించి వివరాల కోసం కాగోరు బిడ్డరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ భరణి కృష్ణ - వి.వి.నెం. +91 7291981124/ 25/ 26 మరియు మొబైల్ నెం. +91-9948182222, ఇ-మెయిల్ ఐడి: andhra@c1india.com
3. తదుపరి వివరాలు మరియు స్పష్టీకరణల కోసం మరియు తమ అప్లికేషన్ / బిడ్డు దాఖలు చేయుట కోసం కాగోరు పార్టీలు దిగువ అధీకృత అధికారి శ్రీ వంపమీ కె.ఎస్., అతని మొబైల్ నెం. 8939605467, మరియు శ్రీ ఆర్. మనోజ్ కుమార్, మొబైల్ నెం. 9940446070 లను సంప్రదించవచ్చును.
తేది : 02.10.2026 అధీకృత అధికారి
ప్రదేశం : చెన్నై మెస్సర్స్ రెలిగేర్ ఫిన్వెస్ట్ లిమిటెడ్

RELIGARE
రెలిగేర్ ఫిన్వెస్ట్ లిమిటెడ్
CIN:U74999DL1995PLC064132
రిజిస్టర్డ్ ఆఫీస్: "మొదటి అంతస్తు, ఆఫీస్ నెం. 101, 2బి/23, జాన్‌డెవెలప్ ఎక్సెక్షన్, న్యూఢిల్లీ-110055
బ్రాంచ్ ఆఫీస్: నెం. 421/ఇ, 1వ అంతస్తు, 1వ మెయిన్ రోడ్, 1వ ఫేజ్, ఇందిరానగర్, కృష్ణ టెంపుల్ రోడ్, ఎస్‌బిఐ బ్రాంచ్ ఎదురుగా, తారగుకారు - కర్ణాటక - 560038.
అనుబంధం-IV-A (రూల్ 8(6)లోని నిబంధనలు & రూల్ 9(1)లోని నిబంధనలను చూడుము)
స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1